W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

15-12-2025





కూనంనేని ఇలాకాలో ఎర్రదండు విజయ ఢంకా



## అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం నగరాభివృద్ధికి చర్యలు

అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఖమ్మం మమతా రోడ్డులోని 10, 11, 14, 19, 20, 21, 41 సహా పలు వార్డులను సందర్శించారు. 10వ డివిజన్ లో అమృత్ పథకం క్రింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి పరిశీలించి, ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్ర స్థాయిలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



## ప్రశాంతంగా ఎన్నికలు

మండలంలో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 29 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఆరెగూడెం గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వరి గడ్డి వాములను దగ్ధం చేసుకున్నారు. ఆదినారాయణ అనే వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. నేలకొండపల్లి, మోటాపురం, ముజ్జుగూడెం తదితర గ్రామాలలో స్వల్ప ఘర్షణలు మినహా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు. పోలింగ్ కోసం ఓటర్ల ను పోటీలు పడి పోలింగ్ కేంద్రాలకు తరలించారు.




| ఖమ్మం జిల్లా ఫలితాలు | |
|---|---|
| మొత్తం స్థానాలు | 183 |
| కాంగ్రెస్ గెలుపు | 117 |
| బిఆర్ఎస్ గెలుపు | 40 |
| బిజెపి గెలుపు | 0 |
| ఇతరులు గెలుపు | 26 |

| భద్రాద్రి కొత్తగూడెం జిల్లా | | | |
|---|---|---|---|
| మొత్తం స్థానాలు | 156 | బిజెపి | 0 |
| కాంగ్రెస్ | 79 | ఇతరులు | 43 |
| బిఆర్ఎస్ | 32 | | |

# కాంగ్రెస్ విజయ విహారం

## ఖమ్మం రూరల్ నుండి దమ్మపేట దాకా 'హస్తం' హవా!

ఖమ్మం బ్యూరో, మహా

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాల గతిని మలుపు తిప్పే సంకేతాలను అందించాయి. గ్రామస్థాయిలో వెలువడిన ఈ ప్రజా తీర్పు కాంగ్రెస్ పార్టీకి అపూర్వమైన శక్తిని, ఉత్సాహాన్ని ఇచ్చింది. అంచనాలకు భిన్నంగా, అత్యధిక పంచాయతీ స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు సర్పంచ్‌లుగా విజయం సాధించి, జిల్లాలో 'హస్తం' బలం సుస్థిరం అని నిరూపించారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి వంటి కీలక మండలాల్లో కాంగ్రెస్ ప్రదర్శించిన ఆధిపత్యం అధికార టీఆర్ఎస్ పార్టీకి గట్టి హెచ్చరికను పంపింది. మరోవైపు భద్రాద్రి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలైన పాల్వంచ, చుంచుపల్లి మండలాల్లో వామపక్షాలు తన స్థానిక బలాన్ని నిరూపించుకోగా, టీఆర్ఎస్ పార్టీ కేవలం కొన్ని స్థానాలకే పరిమితమై మిశ్రమ ఫలితాలను చవిచూసింది.

ఉమ్మడి జిల్లాలో టీఆర్ఎస్ పట్టు సడలిందా?

పాల్వంచ, చుంచుపల్లిలో కమ్యూనిస్టుల పట్టు కొనసాగింపు

10

FOLLOW: @ANNTELUGU
15-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామంలో ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ.. చెదరగొట్టిన పోలీసులు



**కావడిగుండ్ల పంచాయతీ:** గత ఎన్నికల్లో బూత్ లెవల్ అధికారులు ముందుగానే ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసేవారు. కానీ ఈసారి ముందస్తు పంపిణీ లేకపోవడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



దమ్మపేట మండలం గొల్లగూడెంలో వీల్ చైర్‌పై ఓటరును తీసుకువెళుతున్న దృశ్యం



## ఖమ్మం జిల్లాలో పంచాయతీ అభ్యర్థి ఆకస్మిక మృతి

ఖమ్మం జిల్లా, నెలకొండపల్లి మండలం, అన్నసాగర్ పంచాయతీ గ్రామంలో స్వాతంత్ర అభ్యర్థి గా ఎన్నికల్లో నామినేషన్ వేసిన దామాల నాగరాజు. ఎన్నికల ప్రచారంలో ఒత్తిడితో ఆకస్మిక మృతి.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## ముదిగొండలో ఎన్నికల్లో ఉద్రిక్తత

ముదిగొండలో పంచాయతీ ఎన్నికల వేళ స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలింగ్ బూత్ దగ్గర స్థానికేతరుల వచ్చి ఓటర్లను మభ్య పెడుతున్నారు అని కాంగ్రెస్, సిపియం పార్టీ కార్యకర్తల మధ్య తోపులట జరిగింది. పోలీస్ లు వెంటనే స్పందించి ఘర్షణలు జరగకుండా ఇరు వర్గాల వారిని వారించారు.

## చిత్ర నిర్మాత సురేష్ రెడ్డికి ఘన సన్మానం

**మణుగూరు, మహా:** మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన 'గుమ్మడి నరసయ్య' సినిమా దర్శకులు, నిర్మాత నల్లా సురేష్ కుమార్ రెడ్డిని గ్రామ పెద్దలు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించే గుమ్మడి నరసయ్య చిత్రం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాచేపల్లి శ్రీనివాస్, సందుపట్ల ఇంద్రారెడ్డి, పంచముఖ వేద గాయత్రి ఆలయ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ అక్కెనపల్లి వసంతాచార్యులు తదితరులు పాల్గొని నల్లా సురేష్ కుమార్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, సంస్కృతి, సినిమా పాత్రపై చర్చలు జరిగాయి.



# మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు

**నేలకొండపల్లి, డిసెంబర్ 14 మహా:** మండలంలో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 29 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఆరెగూడెం గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వరి గడ్డి వాములను దగ్ధం చేసుకున్నారు. ఆదినారాయణ అనే వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. నేలకొండపల్లి, మోటాపురం, ముజ్జుగూడెం తదితర గ్రామాలలో స్వల్ప ఘర్షణలు మినహా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు. పోలింగ్ కోసం ఓటర్ల ను పోటీలు పడి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పోలింగ్ కేంద్రాలను డీసీపీ బీ.రామానుజం సందర్శించారు. ఎలాంటి గొడవలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగాపురంతండా, కోనాయిగూడెం తదితర కేంద్రాలలో సమయమైన తరువాత ఓటర్లు కేంద్రం కు రావటంతో అధికారులు అనుమతించలేదు. దీంతో నిరాశగా వెనుతిరిగారు. పలు పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులను అధికారులే కేంద్రం వద్ద కు తీసుకెళ్లారు. మండలం లోని 91.01 శాతం పోలైయ్యాయి. పురుషులు 20,677, స్త్రీలు–22,480,. మొత్తం 43,858 మంది ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. సుర్దేపల్లి లో 96.01 శాతం, చెరువుమాధారంలో 85.23 శాతం, మంగాపురం 96.34 పోలింగ్ జరిగింది.





# అనుమతుల పేరుతో అడవికి గాయం

- ఇప్పుడు నిబంధనల పేరుతో అడ్డంకులు..!
- పెద్ద ఎత్తున నిలిచిన ఇసుక లారీలు..
- మణుగూరులో ఇసుక రవాణాపై ప్రశ్నల వర్షం..





**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఇసుక రవాణా వ్యవహారం రోజు రోజుకీ మరింత వివాదాస్పదంగా మారుతోంది. ఇసుక మాఫియా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే అటవీ అధికారు లు మొదట మౌనంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు మాత్రం ఒక్కసారిగా నిబంధనలకు కాపలాదా రులుగా మారడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఇసుక మాఫియా నిర్వాహకులు సొంత రాజ్యాంగమే రాసుకున్నారా..? అంటూ ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు ప్రశ్నిస్తు న్నారు. 1974 సంవత్సరంలో సింగరేణి సంస్థ ప్రారంభమైన నాటి నుంచి ఈ ప్రాంతంలో వన్యప్రాణి పరిరక్షణ పేరుతో బొగ్గు లారీలు, ఇతర రవాణా వాహనాల నుంచి ఎలాంటి టోల్ వసూళ్లు లేని పరిస్థితి. అలాంటిది ఇటీవల అటవీ అధికారులు ఇసుక లారీలపై మాత్రమే రుసుము వసూలు చేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. జిల్లా స్థాయి అధికారుల కమిటీ అనుమతి ఉందని, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులున్నా యంటూ అటవీ మార్గం లో నూతనంగా ఏర్పాటు చేసిన రహదారిపై వెళ్లే ఇసుక లారీల నుంచి ఒక్కో వాహనానికి రూ.100 వసూలు చేయడం మొదలుపెట్టారు. ఇదే సమయంలో మణుగూరు ఏరియాలోని సింగరేణి జీఎం కార్యాలయ సమీపంలో బొగ్గు లారీల నుంచి కూడా వసూళ్లకు పాల్పడటం కలకలం రేపింది.

### రహదారి ఏర్పాటప్పుడు.. నిబంధనలెక్కడా..?

అటవీ ప్రాంతంలో భారీ యంత్రాలతో చెట్లను తొలగించి రహదారులు నిర్మించినప్పుడు నిబంధనలు గుర్తుకు రాలేదా..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రిజర్వ్ ఫారెస్ట్‌లో ఏ నిర్మాణం చేపట్టాలన్నా, అటవీ అభివృద్ధి పేరుతో నగదు వసూలు చేయాలన్నా ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అన్న విషయం అధికారులకు తెలియదా..? జిల్లా పరిపాలన అధికారి పేరుతో ఇలాంటి వసూళ్లకు ఉత్తర్వులు జారీ చేసే అధికారం ఉందా..? అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలి వివాదాల నేపథ్యంలో అటవీ అధికారులు ఒక్కసారిగా ఇసుక లారీలను అడ్డుకోవడం, తమ శాఖ వాహనాలతో రహదారులపై నిలువరించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసింది. ఫలితంగా భారీగా ఇసుక లారీలు నిలిచిపోయాయి. ఒకవైపు రహదారులు నిర్మించి, మరోవైపు అనుమతుల్లేవని రవాణాను నిలిపివేయడం అటవీ అధికారుల ద్వంద్వ వైఖరికి నిదర్శనమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### అతిపెద్ద కుంభకోణానికి నాంది

చెరిగిపోని తప్పు చేశారు అనుమతులున్నాయంటూ అడవిని ధ్వంసం చేసినవారే, ఇప్పుడు అనుమతుల్లేవని లారీలను అడ్డుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. జిల్లాలోనే అతిపెద్ద కుంభకోణానికి ఇది నాంది అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇసుక మాఫియాతో చేతులు కలిపి పాపం మూటగట్టుకున్నారన్న ఆరోపణలు, కలెక్టర్ పేరును ఉపయోగించి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారం పేరిట అవినీతికి పాల్పడి అడవిని అమ్మేశారన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతున్నాయి. ప్రభుత్వం అభివృద్ధి పేరిట ప్రకృతి నాశనానికి తావివ్వదని, చట్టం అందరికీ సమానమని అధికారులు గుర్తుంచుకోవాలని మేధావులు సూచిస్తున్నారు. ఇసుక రవాణా, అటవీ రహదారులు, టోల్ వసూళ్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఈ వివాదం రేపు మరింత పెద్ద ఉద్యమంగా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి

### శరణు ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం..



**మణుగూరు, మహా:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామివారి ఆలయ ఆవరణలో ఆదివారం అయ్యప్ప మాలదారుల ఇరుముడి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శివాలయం పీఠం సట్టు యాకయ్య గురుస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా సాగింది. ముందుగా నిత్యపూజలో భాగంగా గణపతి, షణ్ముఖ, అలంకార ప్రియునికి అష్టోత్తర శత నామావళులతో యాకయ్య గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కన్నె స్వాములతో ప్రారంభమై గురుస్వాముల వరకు ఇరుముడి కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరిగింది. స్వామియే.. శరణం అయ్యప్ప అనే నామస్మరణతో శివాలయం ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో గురుస్వాము లు మరెడ్ల విద్యాసాగర్ రెడ్డి, నూతలపాటి నాగేశ్వరరావు, బోడ బాలాజీ, పెరు స్వాములు అనుమాండ్ల నరేంద్ర రెడ్డి, కనుకు రమేష్‌తో పాటు గద, గంట, కత్తి, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## తనికెళ్ళ సర్పంచ్ గడల కళావతికి వైరా ఎమ్మెల్యే అభినందనలు

**ఖమ్మం, మహా:** వైరా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా ముందుకు తీసుకువెళుతున్న స్థానిక ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్‌ను కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామ సర్పంచ్ గడల కళావతి భాస్కర్ రావు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.. సర్పంచ్ కళావతిని, ఆమె భర్త భాస్కర్ రావును సాదరంగా ఆహ్వానించి, సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రధానంగా సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి యర్రా బాబు, సిపిఐ జిల్లా నాయకులు పివి రావు, తనికెళ్ళ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్లపల్లి గోపి, తనికెళ్ళ గ్రామ సిపిఐ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. అలాగే గ్రామ ఉప సర్పంచ్ చల్లా నరసింహారావు, గాజుల ప్రసాద్, యాసా నరసింహారావు, ముప్పిడి జనార్ధన్, గడల నరేంద్ర నాయుడు, మిట్టపల్లి శ్రీను, యాసా మునేశ్వరావు, గడల సాగర్, అప్పికట్ల రాంబాబు, బాస రమేష్, బాస నాగరాజు, గుమ్మిడెల్లి వెంకటేశ్వరరావు, పోట్లపల్లి జాని, గడల రామారావు, బండి వెంకటరామారావు, వెంకన్న తదితర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేతో ముచ్చటించారు.



## రెండవ విడత పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధామా రావు



**ఖమ్మం, మహా:** రెండవవిడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ప్రజలు స్వచ్ఛందంగా, పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ అనంతరం వెను వెంటనే కౌంటింగ్ ప్రక్రియ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో తహాశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**భద్రాద్రి బ్యూరో, మహా:** పంచాయతీ ఎన్నికల రెండవ విడుత పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని ఆదివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు క్షుణ్ణంగా పరిశీలించారు. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన రెండవ విడుత పోలింగ్ నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని గమనించారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్, గౌతమ్ పూర్, చుంచుపల్లి తండా, బాబు క్యాంప్, రామాంజనేయ కాలనీ, పాల్వంచ మండలం రంగాపురం, కేశవాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

## కౌజు పిట్టల పెంపకంతో అధిక ఆదాయం

**జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



**భద్రాద్రి బ్యూరో, మహా:** దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన లక్కీ పౌల్ట్రీ ఫార్మ్ ను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు నాయుడు ప్రసాద్ దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టలు, నాటు కోళ్ల పెంపకం యూనిట్లుతో పాటు ఇంక్యులేటర్(గుడ్ల నుంచి పిల్లల ఉత్పత్తి) వ్యవస్థను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఫార్మ్ లో కౌజు పిట్టలు, నాటు కోళ్ల పెంపకానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు మేత తయారీ ఆరోగ్య సంరక్షణ శుభ్రత ప్రమాణాలు ఉత్పత్తి సామర్థ్యం మార్కెటింగ్ విధానాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇంక్యులేటర్ ద్వారా గుడ్ల నుంచి పిల్లల ఉత్పత్తి ప్రక్రియ ఉష్ణోగ్రత నియంత్రణ తేమ స్థాయి హ్యాచింగ్ శాతం తదితర అంశాలపై నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కలెక్టర్ కు వివరిస్తూ ఈ పౌల్ట్రీ ఫార్మ్ ద్వారా సుమారు 30 వేల కౌజు పిట్టల గుడ్లు అలాగే వెయ్యి నాటు కోడి గుడ్ల ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు.

## ప్రజా ప్రతినిధులను సన్మానించిన పద్మశాలి సంఘం



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పద్మశాలి కులానికి చెందిన ప్రజా ప్రతినిధులను శనివారం మణుగూరు పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ ఏడవ వార్డు సభ్యురాలు ఎనగాల మంగతాయి, కూనవరం గ్రామ పంచాయతీ మూడో వార్డు సభ్యుడు మిడి దొడ్ల లోకేష్‌లతో పాటు సమితి సింగారం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ.. మణుగూరు మండలంలో పద్మశాలి కుల బాంధవులు వార్డు సభ్యులుగా ఎన్నిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వరపు రమేష్, రుద్ర నాగరాజు, కార్యదర్శులు కుర్రి నరసింహారావు, తాటి సత్యనారాయణ, సిరిపురం కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తుమ్మ లక్ష్మీనారాయణ, కొరివి బసవయ్య, ఉపాధ్యక్షులు గుండ్ల వెంకటేశ్వర్లు (జి.వి), వెనగాల వెంకన్న, ఆమంచి సత్యనారాయణ, వెనగాల ఇస్త్రారి, రుద్ర నాగరాజు, దాసరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లాలో పోటెత్తిన ఓటింగ్

- రికార్డు స్థాయిలో 91.21 శాతం పోలింగ్ నమోదు
- ఖమ్మం రూరల్‌లో అత్యధికంగా 93.76 శాతం ఓటింగ్
- ఆరు మండలాల్లో భారీగా నమోదైన ఓట్లు
- మహిళా ఓటర్లదే పైచేయి



**ఖమ్మం బ్యూరో, మహా:** ఖమ్మం జిల్లాలో జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అత్యంత ఉత్సాహంగా సాగింది. ఆదివారం జరిగిన రెండో విడత ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలోని ఆరు ప్రధాన మండలాల్లో నమోదైన ఓటింగ్ శాతాలను పరిశీలిస్తే, ప్రజలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎంత చురుగ్గా పాల్గొన్నారో అర్థమవుతోంది. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి సగటున 91.21 శాతం ఓటింగ్ నమోదైంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు రికార్డు స్థాయిలో పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం విశేషం. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల పోలింగ్ సరళిని అధికారులు వెల్లడించారు. తాజా నివేదికల ప్రకారం, జిల్లాలోని కామేపల్లి, ఖమ్మం రూరల్, కుసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి , తిరుమలాయపాలెం మండలాల్లో మొత్తం 2,48,239 మంది ఓటర్లు ఉండగా, అందులో 2,26,417 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనితో మొత్తం పోలింగ్ శాతం 91.21గా నమోదైంది. పోలింగ్ ప్రక్రియ ఆద్యంతం ప్రశాంతంగా కొనసాగింది. మండలాల వారీగా గణాంకాలను పరిశీలిస్తే, ఖమ్మం రూరల్ మండలం అత్యధిక పోలింగ్ శాతంతో అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడ ఏకంగా 93.76 శాతం మంది ఓటర్లు తమ తీర్పును వెలువరించారు. ఆ తర్వాతి స్థానంలో నేలకొండపల్లి మండలం 91.69 శాతంతో నిలవగా, తిరుమలాయపాలెం మండలం 91.57 శాతంతో మూడో స్థానంలో ఉంది. ముదిగొండలో 91.52 శాతం, కుసుమంచిలో 90.92 శాతం పోలింగ్ నమోదైంది. కామేపల్లి మండలంలో మిగిలిన వాటితో పోలిస్తే కాస్త తక్కువగా ఉన్నప్పటికీ, అక్కడ కూడా 87.03 శాతం భారీ పోలింగ్ నమోదు కావడం గమనార్హం.

## విశ్వశాంతికి ఎక్సలెన్సీ పురస్కారం







**సత్తుపల్లి, మహా:** జాతీయ స్థాయిలో ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ నిర్వహిస్తున్న బ్రెయిన్ ఫీల్డ్ సంస్థ 2025-26 సంవత్సరానికి గాను స్థానిక విశ్వశాంతి విద్యాలయానికి ఎక్సలెన్సీ పురస్కారం అందజేసింది. హైదరాబాదు హైటెక్స్లో శనివారం వైభవంగా జరిగిన కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించడం, అంకితభావంతో పనిచేయడం, విద్యార్థుల అభివృద్ధికి పాటుపడడం, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండడం తదితర విషయాలలో ప్రతిభ చూపుతున్న విద్యాసంస్థలకు ఈ అవార్డులను అందజేయడం జరిగిందని బ్రెయిన్ ఫీల్డ్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థల నిర్వాహకులు, ప్రైవేట్ విద్యాసంస్థల సంఘ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఆధునిక విద్యా రంగ అభివృద్ధిని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ స్టాల్స్ ప్రదర్శన ఆకట్టుకుంది.

## బిఆర్ఎస్‌లో దల్ సింగ్ నాయక్, లక్కినేని చేరిక

**టేకులపల్లి - మహా:** స్థానిక సంస్థల ఎన్నికల వేళ బీఆర్ఎస్ లోకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య దల్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్ రావు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు వారిని వారిని భారతీయ రాష్ట్ర సమితి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... 40 సంవత్సరాల రాజకీయ అనుభవం గల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దళ్ సింగ్ నాయక్ ను ఆహ్వానించడం ఆనందంగా ఉందని వారి చేరిక స్థానిక సంస్థల్లో పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు రోజుల్లో మూడో విడతలో మండలంలో పార్టీ పుంజుకొని స్థానిక సంస్థల సత్తాలని నాయకులు అన్నారు



# భద్రాద్రిలో రెండో విడత పోలింగ్ ప్రశాంతం





**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం ఎటువంటి అవాం ఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగి సింది. అధికారిక గణాంకాల ప్రకారం జిల్లాలోని 7 మండలాల్లో మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉండగా, అందులో 1,62,323 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం పోలింగ్ శాతం 82.65 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 80,037 మంది, మహిళా ఓటర్లు 82,284 మంది, ఇతరులు 2 మంది ఉన్నారు. మండలాల వారీగా పోలింగ్ శాతం అన్నపురెడ్డిపల్లి మండలంలో 85.13 శాతం, అశ్వారావుపేట మండలంలో 87.85 శాతం, చంద్రుగొండ మండలంలో 85.93 శాతం, చుంచుపల్లి మండలంలో 66.19 శాతం, దమ్మపేట మండలంలో 85.73 శాతం, ములకలపల్లి మండలంలో 86.59 శాతం, పాల్వంచ మండలంలో 86.58 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది పోలీస్ శాఖ ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగిందన్నారు. పోలింగ్ ముగిసిన బ్యాలెట్ బాక్సు లను భద్రతా నిబంధనల ప్రకారం కౌంటింగ్ కేంద్రా లకు తరలించామని తెలిపారు. ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ అత్యంత కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య, పూర్తి పారదర్శకతతో కొనసా గుతోందని జిల్లా కలెక్టర్ జితేష్ స్పష్టం చేశారు.

## మణుగూరు నుంచి జాతీయ స్థాయికి..
# స్కై జిమ్ మాస్టర్ రవీందర్ రెడ్డి



**మణుగూరు, మహా:** ఖమ్మంలో శనివారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్–2025 పోటీల్లో మణుగూరు స్కై జిమ్ మాస్టర్ కే రవీందర్ రెడ్డి అరుదైన ఘనత సాధించారు. 93 కేజీల విభాగంలో మాస్టర్ క్యాటగిరిలో పోటీ పడి 115 కిలోల బరువును విజయవంతంగా లిఫ్ట్ చేసి ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకున్నారు. ఈ విజయం సాధించిన రవీందర్ రెడ్డి జనవరి 6వ తేదీన హర్యానాలో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికయ్యారు. మణుగూరు ప్రాంతం నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని క్రీడాభిమానులు, జిమ్ ట్రైనర్లు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు, స్కై జిమ్ సభ్యులు, మిత్రులు రవీందర్ రెడ్డిని అభినందిస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రానికి, మణుగూరు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# హాయ్ ..కలక్టర్ అంకుల్
## నేను కలక్టర్ కావాలంటే ఏం చదవాలి...?



**దమ్మపేట ,మహా:** రెండవ విడత పంచాయతీ ఎన్నికలు పరిశీలన చేయడానికి ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న జిల్లా కలక్టర్ జితేష్ వి పాటిల్ కు నూతన ఉత్సాహం కలిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద గుమిగూడిన ఓటర్లతో ముచ్చటించే సమయంలో స్థానికంగా ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర చిన్న బుడతడితో కొద్దిసేపు ఆహ్లాదకరమైన వాతావరణం లో సేదతీరారు. మాజీ ఉపసర్పంచ్ చిన్నశెట్టి సత్యనారాయణ మనవడితో షేక్ హ్యాండ్ చేశారు. ఈ క్రమంలో వచ్చీరాని మాటలతో " హాయ్...అంకుల్ ..నేను మీ లాగ అవ్వాలంటే ఏం చదవాలి " అను మాట్లాడిన మాటలతో కలక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న నాయకుల తో ఓటింగ్ విశేషాలు తెలుసుకొని వెనుతిరిగారు.

# స్వతంత్ర అభ్యర్థి షేక్ మేహారాజుకు తల్లాడ జర్నలిస్టులు మద్దతు



**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్. మెహరాజ్ (రోబో)కు తల్లాడ జర్నలిస్టులు మద్ద తు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన వారి తో కలిసి తన ఎన్నికల గుర్తు ఫుట్బాల్ కు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. తల్లాడ జర్నలిస్టులు స్వతంత్ర అభ్యర్థి మేహారాజుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికల్లో తన గెలు పును ఎవరు ఆపలేరని అన్నారు. అన్ని వర్గాల ప్ర జలు తనకు ఓటేసేందుకు అనుకూలంగా ఉన్నా రని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.



# ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

**టేకులపల్లి - మహా:** మండలం వ్యాప్తంగా మూడో విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు ఇల్లందు డిఎస్పి చంద్రబాను అన్నారు . పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆదివారం మండలంలోని రాంపురం గ్రామపంచాయతీలో పలు పార్టీ ల రాజకీయ నాయకులతో ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, టేకులపల్లి సిఐ సత్యనారాయణ, ఎస్సై రాజేందర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పిస్తామన్నారు, ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై రాజేందర్, పోలీస్ ఇబ్బంది, పలు రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో
# అధికార దుర్వినియోగం



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడినారని సారపాక మాజీ సర్పంచ్, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ధరావత్ చందునాయక్ ఆరోపించారు. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండలంలో విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన జరిగిన సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించి, మధ్యాహ్నం 1 గంటకు ఎన్నికలు ఓటింగ్ అయిపోయాక అభ్యర్థులను, కానీ పోలింగ్ ఏజెంటులను కానీ పిలవకుండా బాక్సులకు సీలు వేయకుండా, సుమారు మధ్యాహ్నం 5గంటల వరకు ఓటింగ్ బాక్సును పోలింగ్ బూత్లలో ఉంచి, కనీసం వాటిని స్ట్రాంగ్ రూమ్లలో కూడా భద్రపరచలేదని ఆరోపించారు. ఐటిసి కళాభారతిలో పెట్టి అభ్యర్థుల సమక్షంలో బాక్సును తెరవకుండా ముందుగానే బాక్సును హాల్ లో ఉంచారని, వార్డు సభ్యుల ఓటింగ్ కౌటింగ్ లో ఒక్కో వార్డులో 50 నుండి 125 వరకు స్వస్తిక్ ఓటు ముద్ర వేయని ఖాళీ పేపర్లు బాక్స్ లో పడేశారని, ఇలా ఖాళీ బ్యాలెట్ సంఖ్య సుమారు 2950 వరకు వున్నాయని అన్ని వార్డులు కలిపి అని ఆరోపించారు. దీన్ని బట్టి సర్పంచ్ ఓట్లను వేసుకొని, ఖాళీ వార్డు సభ్యుల బ్యాలెట్ల ను బాక్స్ పడేశారని ఆరోపించారు. ఇలా 36 బూత్లలో జరిగిందని, బ్యాలెట్ సీరియల్ నంబర్ను పాటించమని అడిగిన కూడా రిటర్నింగ్ అధికారి స్పందించలేదన్నారు. దీనిపై జిల్లా సబ్ డివిజనల్ ఎన్నికల అధికారి ఫిర్యాదుకు చేసి, పూర్తివివరాలను వారికి అందించామని, దీనిపై న్యాయ పోరాటం విషయంలో ఎక్కడ రాజీ పడను అని తెలిపారు. ఇక నుండి నిత్యం ప్రజలతో వుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఇంటి దగ్గర, బంక్ దగ్గర వుంటానని గ్రామ ప్రజలకు తెలుపుతున్నానని అన్నారు. అదే విధంగా ఐటిసి కంపెనీలో జరుగుతున్న శ్రమ దోపిడీని అరికట్టడానికి ఈ నెలలో సుమారు 3నుండి 4 వేల మందితో యువకుల కోసం మీటింగ్ పెట్టి కంపెనీలో వ్యాపారంగా మారిని క్యాజువల్ నియమకం, పర్మినెంట్ పోస్టులతో జరుగుతున్న వేలాపాటల విషయంలో ప్రజలలో చైతన్యాన్ని తెచ్చి కంపెనీని ప్రక్షాళన చేసి పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉపాధి అవకాశాలు దక్కేలాగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు



**బూర్గంపహాడ్ మహా:** ప్రతిష్టాత్మకంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల లో సారపాక మరియు కోయగూడెం పంచాయతీలలో సారపాక ఉపసర్పంచిగా మరియు కోయగూడెం సర్పంచిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు బూర్గంపాడు మండల తెలుగుదేశం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు మరియు ఐటీసీ టీఎన్టీయూసీ అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ మరియు వారి బృందం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కనకమెడల హరిప్రసాద్ గారు మాట్లాడుతూ సారపాక కూటమి అభ్యర్థి గూగులోతు శివరాం నాయక్ ను గెలిపించడానికి తెలుగుదేశం కార్యకర్తలు అహర్నిశలు శ్రమించడం జరిగిందని తెలియజేశారు. శనివారం నాడు పుష్కర వనంలో జరిగిన సర్పంచులు అభ్యర్థుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు హరిప్రసాద్ తెలియజేశారు. కాంగ్రెస్ అధిష్టానానికి కూటమికి మద్దతిస్తున్నట్లు తెలియజేస్తూనే సదరు కార్మిక నాయకులు వేరే అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన విషయం సారపాక ప్రజలందరికీ తెలిసిందే. తెలుగుదేశం మరియు టిఎన్టియుసి నాయకులు ఎప్పుడు నిస్వార్థంగా కష్టపడతారు అనడానికి ఈ ఎన్నికలు నిదర్శనం తెలియజేశారు. ఈ సమావేశంలో సారపాక ఉప సర్పంచ్ కన్నదారి రమేష్ టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు గల్లా నాగభూషయ్య, మహేశ్వరరావు , రాజేంద్రప్రసాద్ , జీవన్ రెడ్డి ,కొండలరావు, కుందేటి శ్రీనివాస్, కరి వెంకన్న, పోటు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా సింగరేణి అధికారుల క్రీడా సందడి





**మణుగూరు, మహా :** భద్రాద్రి స్టేడియంలో ఆదివారం ఉదయం మణుగూరు ఏరియా సింగరేణి అధికారుల మధ్య జీఎం-ఎలెవన్, పీకేఓసీ-ఎలెవన్ జట్లతో నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లు క్రీడా స్ఫూర్తితో ఉత్సాహంగా సాగాయి. రెండు మ్యాచ్‌లలో ఒక్కో మ్యాచ్ గెలిచిన జట్లు సంయుక్త విజేతలుగా నిలిచాయి. మొదటి మ్యాచ్‌లో పీకేఓసీ-ఎలెవన్ జట్టు ఐదు వికెట్ల తేడాతో జీఎం-ఎలెవన్ జట్టుపై విజయం సాధించింది. జీఎం-ఎలెవన్ జట్టులో జీఎం దుర్గం రామచందర్, సలగల రమేష్, వెంకట రామారావు, ఈ. శ్రీనివాస్, వేణుమాధవ్, బైరెడ్డి వెంకటేశ్వర్లు అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచి పన్నెండు ఓవర్లలో అరవై పరుగులు సాధించారు. లక్ష్య ఛేదనలో పీకేఓసీ-ఎలెవన్ జట్టులో రమేష్, సురేష్ కుమార్, లింగబాబు తదితరులు బ్యాటింగ్‌లో రాణించి రెండు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకున్నారు. తదుపరి రెండో మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జీఎం-ఎలెవన్ జట్టు నిర్ణీత పదిహేను ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 135 పరుగులు చేసింది. భూక్య భరత్ కుమార్ అరవై నాలుగు పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచారు. కార్యక్రమంలో సాయిల సురేష్, సర్వర్ నబి, వరుణ్ కుమార్, వంశీకృష్ణ, మనోజ్ కుమార్, ప్రవీణ్ కుమార్, యుగేందర్, మనోహర్, సాయికుమార్, శివకుమార్, కిరణ్ కుమార్, వెంకట సురేష్, అప్పారావు, శ్రవణ్ కుమార్, భార్గవ్, సిద్ధార్థ, బిందు సాగర్, డి నరేష్, సుధాకర్ బాబు, చింత శ్రీను తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన పార్టీలకు దడ పుట్టిస్తున్న శ్రావణి



**భద్రాద్రి బ్యూరో, మహా:** స్వతంత్ర అభ్యర్థి ప్రధాన రాజకీయ పార్టీలకు గుబులు పుట్టిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలకేంద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న మంచు శ్రావణి ఆదివారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న వారందరికీ గతంలో అవకాశం ఇచ్చారని విద్యావంతు రాలిగా యువతకు ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని ఓటర్లను అభ్యర్థించారు. తాను గెలిస్తే అన్ని పార్టీలు తనకే అండగా ఉంటాయని ప్రభుత్వంతో మాట్లాడి అందరికీ సంక్షేమ పథకాలు ఇప్పించి అవినీతి లేని పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. లేడీస్ పర్సు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం నగరాభివృద్ధికి చర్యలు



**ఖమ్మం,మహా:** అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఖమ్మం మమతా రోడ్డులోని 10, 11, 14, 19, 20, 21, 41 సహా పలు వార్డులను సందర్శించారు. 10వ డివిజన్ లో అమృత్ పథకం క్రింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి పరిశీలించి, ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్ర స్థాయిలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా వివిధ శాఖల అధికారులకు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణయించినట్లు అన్నారు. వర్షపు నీరు నివాసాలను ముంచెత్తకుండా ఉండేలా స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, మురుగు నీరు ప్రవాహాలను వేరువేరుగా పైప్లైన్ ల ద్వారా ఎస్టిపిలకు చేర్చడం లక్ష్యం అన్నారు. వర్షపు నీటి వరద కాలువ రూపంలో మున్నేరుకు చేరేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వర్షపు నీటి వరద, మురుగునీరు ఒకే కాల్వ ద్వారా చెరువులు, మున్నేరుకు చేరడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దీనిని అరికట్టడం కోసం భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆక్రమణలను తొలగించి వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షా కాలం నాటికి కాల్వ పనులను సైతం పూర్తి చేసి ముంపు లేకుండా చూడాలని అన్నారు. ఈ పథకంలో భాగంగా 8.5 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్లైన్ (ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు), మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలించనున్నారు. అయితే ధంసలాపురం వద్ద చేపట్టనున్న 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పుట్టకోట లో 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగు నీటి శుద్ధి కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి. రంజిత్, ఇరిగేషన్ ఈఈ అననీయ, మునిసిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి ఈఈ టి. ధరణికుమార్, పబ్లిక్ హెల్త్ డిఈ కె. నవీన్ కుమార్, ఏఈలు నవ్య జ్యోతి, దివ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో భద్రతా పక్షోత్సవాలు

**మణుగూరు, మహా:** మణుగూరు ఏరియా పరిధిలోని ఏరియా సింగరేణి ఆసుపత్రిలో ఆదివారం 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు-2025 సందర్భంగా భద్రత, ఆరోగ్యం, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేలా కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగుల్లో భద్రతా స్పృహను పెంపొందించడం, ఆరోగ్య అప్రమత్తతపై దృష్టి సారించడంపై ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-8 డిస్పెన్సరీ డిప్యూటీ సీఎంఓ పి రమేష్ బాబు కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా దుర్గం రామచందర్ హాజరై మాట్లాడారు. భద్రత అనేది కేవలం నిబంధన కాదని, ప్రతి ఉద్యోగి జీవన విధానంగా మలుచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పని ప్రదేశాల్లో భద్రతా నియమాలు, హెల్మెట్ వంటి రక్షణ పరికరాల వినియోగం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సంస్థకు అసలైన బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి శ్రీనివాస చారి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌డి.వెంకట రామారావు, మణుగూరు ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈ శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు మేకల ఈశ్వర్, సీఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి మదన్ నాయక్, డిప్యూటీ సీఎంఓ జ్యోతిర్మయి పాల్గొన్నారు.




## మాజీ సింగరేణియులు పెన్షన్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**మణుగూరు, మహా:** మణుగూరు ఏరియాలో డిసెంబర్ 16 మంగళవారం రోజున ట్రైపార్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్, ప్రయాస్ సమావేశాలు నిర్వహించనున్నట్లు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ విభాగం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మణుగూరు ఏరియాలోని ఎంవీటీసీ, ఫైలెట్ కాలనీలో పెన్షన్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మణుగూరు ఏరియాలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పని చేసి పదవీ విరమణ పొందిన మాజీ సింగరేణియులు తమ పెన్షన్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత ధృవీకరణ పత్రాలతో డిసెంబర్ 16 ఉదయం 10 గంటలకు నిర్వహించే పెన్షన్ అదాలత్‌కు హాజరై పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెన్షన్‌కు సంబంధించిన సమస్యలను ఒకేచోట పరిష్కరించుకునే మంచి అవకాశాన్ని మాజీ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చర్ల మండల నూతన సర్పంచులకు ఘన సన్మానం

**చర్ల, మహా:** చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ తరపున నూతనంగా ఎన్నికైన సర్పంచులు భద్రాచలంలోని గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య క్యాంప్ కార్యాలయానికి మర్యాదపూర్వకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను, అలాగే పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం నిరంతరం కృషి చేసిన మండల ముఖ్య నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుపు సాధించిన సర్పంచులు ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ, చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన ఆదరణ పార్టీ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.



# కాయ్ రాజా కాయ్

**దమ్మపేట ,మహా :** కోట్లరూపాయలు బెట్టింగులు తో దమ్మపేట లో ఆంధ్రాబాబులు హల్ చల్ చేస్తున్నారు. వార్డు నంబర్ నుండి సర్పంచ్ అభ్యర్థి వరకు బెట్టింగులు పెట్టి ప్రజల ను అయోమయానికి గురిచేశారు. ఒక ప్రక్క ఓటింగ్ జరుగుతున్న సమయంలో ఓటింగ్ సరళిని పరిశీలించి న కొందరు అధికార పార్టీ అభ్యర్థికి గెలుపు ఖాయమని ప్రచారం చేయడంతో లక్షకు ,లక్షన్నర ఇస్తామంటూ కాంగ్రెస్ అభిమానులు బెట్టింగ్ లు కాసారు. అదే కాకుండా వార్డు సభ్యులపై కూడా లక్షల రూపాయలు బెట్టింగ్ లు కాయడం అందరినీ ఉరుకులు ,పరుగులు తీయించారు. మరి కొన్ని ప్రాంతాల్లో వస్తురూపేణా కూడా బెట్టింగులు చేశారు. ఈ బెట్టింగులు చేయడానికి నేరుగా ఆంధ్రా ప్రాంతంలోని దెందులూరు ప్రాంతం నుండి నాలుగు రోజుల క్రితమే పట్టణానికి చేరుకున్నారు. ప్రతిరోజు గ్రామంలో తిరుగుతూ ప్రజలు గుమిగూడిన ప్రదేశాలకు వెళ్ళి సర్వే చేస్తున్నా మంటూ చిన్నగా ఓటరు నాడిని పసికట్టే పనిలో నిమగ్నమయ్యారు. దానివలన లక్షకు లక్షన్నర అంటూ బెట్టింగ్ లు ముమ్మరంగా పెంచేశారు. కౌంటింగ్ జరిగే సమయంలో కూడా బెట్టింగులు కాస్తున్నరంటే... ఏ మేరకు ఉత్కంఠగా పోటీలు ఉన్నయనే చర్చలు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాత్రి 8 గంటలు దాటే సమయానికి జరిగిన కౌంటింగ్ పరిణామాల ను దృష్టిలో ఉంచుకొని అప్పటికప్పుడు బెట్టింగ్ లు స్పీడ్ పెంచేశారు. లీడింగ్ నంబర్ అధికార పార్టీ అభ్యర్థికే వస్తుండటంతో కాంగ్రెస్ అభిమానులు ,కార్యకర్తల, బెట్టింగ్ బాబుల ఆనందోత్సాహాలకు అవధులు లేకుండ పోయాయి. మరొక ప్రక్కన బాంబుల మోత ,బెట్టింగుల జోరు తో కౌంటింగ్ పరిసర ప్రాంతాలు అల్లకల్లోలంగా మారాము. కంట్రోల్ చేసేందుకు పోలీసులు రంగం సిద్దం చేశారు. అధిక ఫోర్స్ ను ఈ పాటికే రంగంలో ఉంచి ,ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బంధోబస్త్ ఏర్పాటు చేశారు. కాగా మండలంలో విడుదలైన పలు పంచాయతీ లలో మిశ్రమ ఫలితాలు వెలువడ్డాయి. అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించిన ప్రాంతంలో బిఆర్ఎస్ వార్డు సభ్యు లు గెలుపొందారు ,మరికొన్ని చోట్ల బిఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థులు గెలిస్తే ,అక్కడ కూడా వార్డు సభ్యులు కాంగ్రెస్ కైవసం చేసుకొంది. మొత్తానికి పోటీ చేసిన అభ్యర్థుల కంటే బెట్టింగ్ బాబులకే హై టెన్షన్ ఉందనడంలో ఎటువంటి అనుమానం లేదు..

# తల్లాడలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న నాగేశ్వర రావు (చిన్నబ్బాయి)

**తల్లాడ, డిసెంబర్, 14, (మహా):** తల్లాడ లో 1 వ వార్డు,2 వ వార్డు,4 వ వార్డు,5 వ వార్డు, విస్తృతంగా ప్రచారం చేసిన వార్డు అభ్యర్థులు తల్లాడ లో అన్ని వార్డుల్లో అపూర్వ స్పందన, ఎవరి మాట విన్న బ్యాట్ గుర్తు కే మా ఓటు అంటున్న ఓటర్లు భారీ మెజారిటీతో గెలవనున్న తెలుగుదేశం పార్టీ బలపరిచిన బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) తల్లాడ పట్టణం లో 1 వ వార్డు అభ్యర్థి మొక్క.సత్యనారాయణ , గ్యాస్ పొయ్యి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని,2 వ వార్డు అభ్యర్థి పెరిక. శ్రీలేఖ గ్యాస్ పొయ్యి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.4 వ వార్డు అభ్యర్థి దగ్గుల. అనిత (రాజశేఖర్ రెడ్డి) గౌను గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.5 వ వార్డు అభ్యర్థి గుంటుపల్లి. కుమారి, గౌన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డు ల అభ్యర్థులకు ఒక ఓటు, సర్పంచ్ అభ్యర్థి కి బ్యాట్ గుర్తు పై ఓటు వేసి అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులుధూపాటి భద్రరాజు, సరికొండ. శ్రీనివాస రాజు, దగ్గుల.శ్రీనివాస రెడ్డి,గరిడేపల్లి. వెంకటేశ్వర్లు, మొక్క. సత్యనారాయణ, కొమ్మినేని.సత్యనారాయణ, గుండ్ల.వెంకటేశ్వర్లు, తెల్లూరి. రఘు, బొడ్డు. శ్రీను, బొడ్డు. రామకృష్ణ, పెరిక. కిట్టు, ఇజ్జగని. గోవిందరావు, గంజాయి. శివ, సరికొండ. కస్తూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధి మా జెండా ఆజెండా

**తల్లాడ, మహా:** మాజీ సర్పంచులు శీలం కోటారెడ్డి –శివపార్వతీ దంపతులు బలపరిచిన కిన్నెర వెంకట కృష్ణవేణి ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామానుజవరం మాజీ సర్పంచ్ దంపతులు శీలం కోటారెడ్డి శివపార్వతీ దంపతులు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిని కిన్నెర వెంకట కృష్ణవేణి ఉంగరం గుర్తుకే ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ తమ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థిని కిన్నెర వెంకట కృష్ణవేణి, వార్డు సభ్యులు, శీలం కోటారెడ్డి –శివపార్వతీ దంపతులు మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామస్తులు శీలం కోటారెడ్డి అభిమానులు పాల్గొన్నారు..

# కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి శాంత కుమారి గెలిపించండి

**తల్లాడ:** తల్లాడ మండలంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ సుడిగాలి పర్యటన. ఈనెల మూడో విడత 17వ తారీఖున జరిగే స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా తల్లాడ మండలం గొల్లగూడెంగ్రామంలో శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ పాల్గొని గొల్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దు0డ్డేటి శాంత కుమారి కత్తెర గుర్తుపై గ్రామ ప్రజల ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజల ఆదుకుంటుందని ఈ సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించి మీ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది. గొల్లగూడెంగ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక మా హయాంలో అనేక అభివృద్ధి కార్యములకు చేపట్టడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా గొల్లగూడెం గ్రామానికి అనేక అభివృద్ధి చేపడతామని ఎమ్మెల్యే రాగమయి దయానంద విజయ్ కుమార్ ప్రజలకు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లగూడెంగ్రామ వార్డు మెంబర్స్ మండల కాంగ్రెస్ పార్టీనాయకులు కాప సుధాకర్, దు0డ్డేటి వీరారెడ్డి, జక్కుపుడి కిషోర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వరావు, గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వచ్చేసాడు. ఇక వార్ వన్ సైడే

**టు డేస్ టు గో.. టు ది విన్ ...**

**కూటమికి ఓటమే లేదు.. మహా ప్రభంజనం సృష్టించబోతుంది..**

**విస్తృతంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్న మహాకూటమి ...**




**తల్లాడ,మహా:** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మహాకూటమి ప్రచార జోరు దూకుడు పెంచింది.ఏ వాడకు వెళ్లిన ఫుట్బాల్ గెలుపు ఖాయమని ప్రజలు ముక్తకంఠంతో మాకు తెలియజేస్తున్నారని, కూటమికి ఓటమి లేదని ఓటర్లు తెలియజేస్తున్నారని ఈ పంచాయతీ ఎన్నికల్లో విజయం ఖాయమని కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రామం అభివృద్ధిలో మీరున్నారు.మీరు కాక మాకు ఇంకెవ్వరు.అని మాకు ధైర్యం కల్పిస్తూ వారే మా ముందుండి మమ్మల్ని నడిపిస్తున్నారని.ఏ ప్రాంతంలోనైనా కూటమి వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఈ సందర్భంగా కూటమి ప్రతినిధులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు (కె.వి),నాయకులు పులి వెంకట నరసయ్య,బొమ్మగాని నాదం,దొడ్డ చిన్న శ్రీనివాసరావు, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్), పొన్నం కృష్ణయ్య,మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, సుంకర రోశయ్య, సూధా హనుమంతరావు, సుంకర రాజారావు, గోన వీరయ్య, పులి నరసింహారావు, స్థానిక ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

# కూనంనేని ఇలాకాలో ఎర్రదండు విజయ ఢంకా

## రెండు మండలాల్లో భారీగా సర్పంచ్ స్థానాలు కైవసం

## వార్డుల్లోనూ కొనసాగిన విజయ పరంపర



**కొత్తగూడెం, మహా:** కూనంనేని సాంబశివరావు ఇలాకాలో ఎర్రదండు విజయఢంగా మోగించింది. గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని చుంచుపల్లి, పాల్వంచ మండలాల్లో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయితీ సర్పంచ్గా శాంతి శ్రీ ఏకగ్రీవంగా కాగా, 4 ఇంక్లైన్ సర్పంచ్గా అజ్మీరా సింధు, బాబుక్యాంపు సర్పంచ్ నూనావత్ కుమారి, గౌతంపూర్ సర్పంచ్గా నపావత్ కళ్యాణి, పెనుబల్లి సర్పంచ్గా రెడ్డి సుజాత, పెనగడప సర్పంచ్గా కారం సీతారాములు, రామాంజనేయ కాలనీ సర్పంచ్ గా తాగోరి సరిత, ప్రశాంతినగర్సర్పంచ్గా వాడే రాములు సమీప అభ్యర్థులుపై భారీ విజయం సాధించారు. అదే విధంగా పాల్వంచ మండలంలో 4 నర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా రేగులుగూడెం సర్పంచ్గా కుర్సం రాములు, మందెరకలపాడు సర్పంచ్గా బాణోత్ లక్ష్మి, కారెగట్టు సర్పంచ్గా వట్టం బాబూరావు, పునుకుల నర్పంచ్గా వజ్జా కృష్ణవేణి, ప్రబాత్ నగర్ సర్పంచ్గా బోజన్ నిషారాణి, లక్ష్మీ దేవివల్లి ఎన్ సర్పంచ్గా భూక్యా మంజుల, నాగారం కాలనీ సర్పంచ్ తేజావత్ వినోద్ కుమార్, దంతెలబోర ఎస్సి కాలనీ నర్పంచ్ గా సోదె వెంకట రమణలు 9 స్థానాల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో పెద్దఎత్తున సంబురాలు జరుగుతున్నాయి. సిపిఐ శ్రేణులు ఎర్రజెండాలతో ర్యాలీలు నిర్వహించారు. గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న అనూహ్య పరిణామాలతో ఒంటరి పోరుకు సిద్దపడ్డ సిపిఐ అవాకులు చెవాకులు పేలిన వారికి చుక్కలు చూపించింది. పోటీ చేసిన ప్రతీ స్థానంలో అగ్రభాగన నిలిచింది. డబ్బు, మధ్యం ఎరవేసి ఓటర్లను ప్రలోబాలకు గురిచేసేందుకు ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు వన్నినా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు సారధ్యం, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా నేతృత్వంలో నియోజకర్గంలో తిరుగులేని శక్తిగా నిలిచింది. కమ్యూనిస్టులదేముందిలే అంటూ నోళ్లు పారేసుకున్న వారి నోళ్లు వెల్లబెట్టేలా దిమ్మతిరిగే సమాధానం చెప్పింది.

# దమ్మపేట మేజర్ పంచాయతీలో కాంగ్రెస్ విజయభేరీ



**దమ్మపేట ,మహా:** అత్యంత ఉత్కంఠ భరితంగా నెలకొన్న పంచాయతీ ఎన్నికల్లో మేజర్ పంచాయతీ గా పేరొందిన దమ్మపేట పట్టణ కేంద్రం పంచాయతీ స్థానాన్ని కాంగ్రెస్ అభ్యర్థి పగడాల రమాదేవి కైవసం చేసుకుంది. ఈ మేరకు ఆదివారం రాత్రి 9 గం.ల సమయంలో వెలువడిన అనధికార ఫలితాలలో 471 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి సంబురాలు జరుపుకుంటున్నారు. తన సమీప ప్రత్యర్ధి దారా రోహిణి ని బిఆర్ఎస్ ,టిడిపి ,సిపిఎం పార్టీలు బల పరచగా కేవలం ఐదు వార్డులను మాత్రమే కైవసం చేసుకున్నారు. కాగా కాంగ్రెస్ ,జనసేన ,సిపిఐ ,మాస్టైన్ పార్టీలు బలపరిచిన వార్డు అభ్యర్థులు 9 వార్డులను కైవసం చేసుకున్నారు. మొత్తంగా 14 వార్డులకు 9 కాంగ్రెస్ ,5 బిఆర్ ఎస్ పొందారు. కాగా మొత్తం పంచాయతీ లో 7303 ఓట్లకు గాను 5460 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. వీటిలో బిజెపి ,కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీల నుండి వరుసగా పల్లపు సిరీష ,పగడాల రమాదేవి ,దారా రోహిణి లు సర్పంచ్ అభ్యర్థులు గా బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్ది విజయడంకా మ్రోగించారు.

# బిజెపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనితిన్‌నబిన్ శుభాకాంక్షలు తెలియజేసిన దేవకి వాసుదేవ రావు



**మహా:** భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ బోర్డు బిహార్ ప్రభుత్వ మంత్రి శ్రీ నితిన్ నబిన్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు... ఈ సందర్భంగా వాసుదేవ రావు మాట్లాడుతూ... శ్రీ నితిన్ నబిన్ బిహార్ లో రోడ్ కన్స్ట్రక్షన్ శాఖ మంత్రిగా పనిచేస్తూ, పార్టీలో యువ, డైనమిక్ నాయకుడిగా పేరుగాంచారు. ఆయన పట్నా బాంకీపూర్ నియోజకవర్గం నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో, పార్టీ సంస్థాగత పనుల్లో ఆయనకు గొప్ప అనుభవం ఉంది. భారతీయ జనతా పార్టీలో ఎవరైనా ఎదగవచ్చు. ఎత్తైన నాయకుడు లేదా ప్రజాదరణ పొందిన నాయకుడు కావాల్సిన అవసరం లేదు. కార్యకర్తగా కష్టపడి, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటే చాలు %–% ఎవరైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. శ్రీ నితిన్ నబిన్ నియామకం దీనికి మరో ఉదాహరణ. ఈ నియామకం పార్టీని మరింత బలోపేతం చేస్తుందని, దేశవ్యాప్తంగా కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ యూనిట్ తరపున తెలియజేస్తున్నాం.



# అగపేట సర్పంచ్‌గా కొత్త యాకన్న గౌడ్

## భారీ మెజార్టీతో గెలుపు

## 7 వార్డులలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు

## తమ్ముడు సర్పంచ్, అక్క వార్డు మెంబర్ గా గెలుపు

**దం**తాలపల్లి మండలం అగపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కొత్త యాకన్న గౌడ్ 105 ఓట్ల భారీ మెజారిటీతో తన సమీప అభ్యర్థి పై గెలుపొందాడు. ఈ మేరకు అధికారులు సర్పంచిగా గెలిచినట్లు దృవీకరణ పత్రం అందజేశారు

### తమ్ముడు సర్పంచ్.. అక్క వార్డు సభ్యురాలు గా గెలుపు

అగపేట సర్పంచ్ గా ఎన్నికైన కొత్త యాకన్న గౌడ్ సోదరి గనగాని నిర్మల ఆరవ వార్డు నుంచి పోటీ చేశారు. ప్రత్యర్థి యసాని పద్మ పై 10 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఇలా ఆగపేట చరిత్రలో అక్క తమ్ముళ్లు ఒకే ఎన్నికలు గెలవడం ప్రథమం.

### ఆగపేట పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా: సర్పంచ్ కొత్త యాకన్న గౌడ్

తనపై పూర్తి విశ్వాసంతో భారీ మెజార్టీతో ఆగపేట సర్పంచిగా తను గెలిపించిన ఓటర్ మహాశయులకు, తనను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా.రామచంద్రనాయక్ కు కొత్త యాకన్న గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రనాయక్ ఆశీర్వాదంతో దంతాలపల్లి మండలంలో ఆగపేట పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. తన గెలుపు ఆగపేట ప్రజలగా గెలుపుగా భావిస్తున్నాను అని.... మీరిచ్చిన ఆశీర్వాదంతో ఆగ పేట గ్రామానికి అత్యధిక నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు.

### ఎమ్మెల్యే డా.రామచంద్రనాయక్ ఆశీర్వాదంతో....

పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఆగపేట గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేయడానికి పలువురు పోటీ పడగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆగపేట పంచాయతీకి సంబంధించి కాంగ్రెస్ శ్రేణుల సూచన మేరకు కొత్త యాకన్న గౌడ్ ను తమ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ప్రకటించారు. ప్రచారం సైతం నిర్వహించారు .దీనితో ఆనాడే కొత్త యాకన్న గౌడ్ గెలుపు ఖాయం ఐనది. ఒకానొక దశలో ఏకగ్రీవం కావలసిన ఆగపేట గ్రామపంచాయతీ కొందరి నిర్ణయంతో ఎన్నిక అనివార్యం అయినది. ఎమ్మెల్యే ఆశీర్వాదం ఉండడంతో ఆగపేట గ్రామం ఓటర్లు సర్పంచిగా కొత్త యాకన్నకి పట్టం కట్టారు.

అగపేట కాంగ్రెస్ శ్రేణులలో జోష్...

తమ అభిమాన లీడర్ కొత్త యాకన్న గౌడ్ భారీ మెజార్టీతో గెలవడంతో ఆగపేట కాంగ్రెస్ శ్రేణులు జోష్ నెలకొంది. ఎన్నిక ఫలితం వెలువడిన అనంతరం తమ సర్పంచ్ అభ్యర్థి కి భారీ మెజార్టీ దక్కడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. కుంకుమ, రంగులు జల్లుకుంటూ డాన్సులు వేశారు.






# కాంగ్రెస్ విజయ విహారం

**ఖమ్మం బ్యూరో, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాల గతిని మలుపు తిప్పే సంకేతాలను అందించాయి. గ్రామస్థాయిలో వెలువడిన ఈ ప్రజా తీర్పు కాంగ్రెస్ పార్టీకి అపూర్వమైన శక్తిని, ఉత్సాహాన్ని ఇచ్చింది. అంచనాలకు భిన్నంగా, అత్యధిక పంచాయతీ స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు సర్పంచ్‌లుగా విజయం సాధించి, జిల్లాలో 'హస్తం' బలం సుస్థిరం అని నిరూపించారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి వంటి కీలక మండలాల్లో కాంగ్రెస్ ప్రదర్శించిన ఆధిపత్యం అధికార టీఆర్ఎస్ పార్టీకి గట్టి హెచ్చరికను పంపింది. మరోవైపు భద్రాద్రి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలైన పాల్వంచ, చుంచుపల్లి మండలాల్లో వామపక్షాలు తన స్థానిక బలాన్ని నిరూపించుకోగా, టీఆర్ఎస్ పార్టీ కేవలం కొన్ని స్థానాలకే పరిమితమై మిశ్రమ ఫలితాలను చవిచూసింది. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు తొలి సంకేతంగా, రాజకీయ పార్టీల వ్యూహాలకు దిశానిర్దేశం చేసే కీలక ఘట్టంగా నిలవనున్నాయి.



### ఖమ్మం జిల్లా..

**1. ముదిగొండ మండలం:** ముదిగొండ మండలంలో కాంగ్రెస్ మద్దతుదారులు మెజారిటీ స్థానాలను గెలుచుకున్నారు. తిరుమలాయపాలెంలో శ్రీనివాసరావు, గంధసిరిలో రామారావు, కమలాపురంలో అంజయ్య, కట్కూరులో వెంకటేశ్వర్లు, మైలారంలో నాగమణి, పందిగుమళ్లలో కోటేశ్వరి (అందరూ కాంగ్రెస్) విజయం సాధించారు. టీఆర్ఎస్ తరపున భూక్యా తండాలో లక్ష్మి, లక్ష్మీపురంలో నర్సింహులు బేగం, పమ్మిలో మాధవరావు గెలిచారు. సీపీఎం మద్దతుదారులు అజ్మీర తండాలో విక్రమ్, ముదిగొండలో భీమర్, పల్లెపాడులో కవిత, యదళ్ల లక్ష్మీపురంలో స్వాతి విజయం సాధించారు.

**2. ఖమ్మం రూరల్ మండలం:** ఈ మండలంలో కాంగ్రెస్ మద్దతుదారులు తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకున్నారు. అరెకోడుతండాలో నందగోపయ్య, అరెంపులలో నఖత్, చింతపల్లిలో మద్రయ్య, మంగం గూడెంలో సత్యనారాయణ, పడుమటి తండాలో బోడ భీమా, వెలిపల్లిలో సురేష్, పోలిశెట్టిగూడెంలో జాన్ రెడ్డి, తల్లాంపాడులో అండయ్య (అందరూ కాంగ్రెస్) గెలుపొందారు. సీపీఎం మద్దతుతో దాచేడులో వెంకటేశ్వర్లు, కాకరాజ్ గూడెంలో శ్రీదేవి, ఎం. వెంకటాయపాలెంలో విజయ్ కుమార్, పుల్లగిడెంలో సుజన్, పొన్నేకల్లులో శ్రీనివాసరావు విజయం సాధించారు. టీఆర్ఎస్ తరపున గొల్లపాడులో ప్రభాత్, కంబోజికల్లో ప్రభాకర్ రావు, కొండ్రాపురంలో పద్మ, తిర్లాల్లో శైలజ విజేతలుగా నిలిచారు.

**3. నేలకొండపల్లి మండలం:** నేలకొండపల్లి మండలంలో కూడా కాంగ్రెస్ పార్టీదే అధికారం. అన్నపురెడ్డిపల్లిలో రాజశ్రీ, అరిగిగూడెంలో విశాలు, బంజారాలో సత్యం, కొత్తకొత్తపల్లిలో పార్వతి, ముదురానగరంలో కోటేశ్వరరావు, రామాపురం మెట్టులో రామారావు, రాజ్యాల బంజరలో రంగయ్య, సదాశివపురంలో సతీష్, తొండరానితండాలో సోల్లాజి (అందరూ కాంగ్రెస్) విజయఢంకా మోగించారు. టీఆర్ఎస్ మద్దతుదారులు తమ్మరగుడంలో తప్పెట్ల లక్ష్మి, అజ్మీర తండాలో శేఖర్, గోగులపురంలో యల్లయ్య, నేలకొండపల్లిలో ఎం. వెంకటలక్ష్మి, తిరుమలాయపాలెం తండాలో ప్రవీణ్ విజయం సాధించారు. సీపీఎం తరపున అమ్మాపురంలో రాంబాబులు గెలిచారు.

**4. కామేపల్లి మండలం:** కామేపల్లి మండలంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. కాంగ్రెస్ తరపున బాల్కీస్ నగర్లో నీల్, కెమ్మర బంజరలో అచ్యుత, గరిడేపల్లిలో కమల, కొత్త లింగాలలో శ్రీనివాసరావు, తగ్గుబండలో సునీత, పింజర్లడుగులో బాషా గెలుపొందారు. టీఆర్ఎస్ మద్దతుదారులు బీరగుడెంలో గుగ్గులోత్ కిషన్, జానపల్లిలో నాగమణి, లక్ష్మీపురంలో సౌజన్య, ముచ్చర్లలో నాగమణి విజయం సాధించారు. ఇక్కడ కామేపల్లిలో బుల్లి (టీడీపీ), తిరుమలాయపాలెంలో పానుమంతరావు (సీపీఎం) గెలిచారు.

**5. తిరుమలాయపాలెం మండలం (మొదటి భాగం):** ఈ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులు స్పష్టమైన విజయాన్ని కనబరిచారు. లంకాసాగరంలో శంకర్, ఆకునూరులో రాజశేఖర్, తండాలో చంద్రలాలం, గోళ్లపాడులో సువర్ణ, తిరుమలాయపాలెంలో సునాత్ (అందరూ కాంగ్రెస్) గెలుపొందారు. టీఆర్ఎస్ మద్దతుతో బొడ్రాయి తండాలో బాలు, చిన్నకొమ్ముల‌పల్లిలో సాంబశివరావు, పెరుమలపల్లిలో లక్ష్మీ నరసయ్య, తిప్పలకట్టెలో బాలాజీ గెలిచారు. రంజాన్ తండాలో రేణుక, దోర్నంపాడులో అబూసు, తొండలగూడెంలో వెంకయ్య, చల్లాపురంలో వాణి, మండాలపాడులో జ్యోతి, అంకిరెడ్డి పాలెంలో వెంకటరమణా (అందరూ కాంగ్రెస్) విజయం సాధించారు. టీఆర్ఎస్ మద్దతుతో బార్లపాడులో భద్రం, బోడేపాడులో వాణి, నారపగూడెంలో పుష్ప, సీతారాంపురంలో లక్ష్మి, తాళ్ళంపాడులో నాగమణి, గుబ్బనగూడెంలో రమేష్ గెలిచారు. బాలజీ నగర్లో సాయి (సీపీఎం) విజేతగా నిలిచారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..

**1. అన్నపురెడ్డిపల్లి మండలం:** ఈ మండలంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చాయి. భీమునిగూడెంలో కృష్ణవేణి, గుంపెనలో సత్యమ్మ, ముర్రిగూడెంలో స్వప్న, నరసాపురంలో నీల, పెద్దిరెడ్డిగూడెంలో నాగభూషణం, తాడువాయిపంపులో సంభవి (అందరూ కాంగ్రెస్) విజయం సాధించారు. టీఆర్ఎస్ తరపున అబ్బుగూడెంలో రాములు, పొన్నెంలో శివ గెలుపొందగా, అన్నపురెడ్డిపల్లిలో లక్ష్మి మరియు ఊటపల్లిలో వెంకటేష్ (ఇతరులు) విజేతలుగా నిలిచారు.

**2. అశ్వారావుపేట మండలం:** అశ్వారావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ గట్టి పట్టు సాధించింది. అశ్వారావుపేటలో అమరావతి, అనూషపాకలో అదిలక్ష్మి, బచ్చులగూడెంలో డి. వెంకటేశ్వర రావు, గుమ్మడివల్లిలో శ్రీదేవి, కమ్మయగూడెంలో వెంకటేశ్వరరావు, శ్రామికేశ్వరపాడులో లక్ష్మణరావు, నారాయణపురంలో కుమారి, తిరుమలకుంటలో వెంకటేష్ (అందరూ కాంగ్రెస్) గెలిచారు. టీఆర్ఎస్ తరపున గంటూరుగూడెంలో రాజు, కాకర్లగూడెంలో లక్ష్మీరావు, బత్తులపాడులో వెంకటేశ్వర్లు, గండ్రగూడెంలో రత్నారాజు విజయం సాధించారు. సీపీఎం మద్దతుతో సందిపాడులో వీరమ్మ గెలిచారు.

**3. చంద్రుగొండ మండలం:** చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం లభించింది. బేండాలపాడులో లలిత, చంద్రుగొండలో రుక్మిణి, దామరచర్లలో సావిత్రి, గామగూడెంలో వెంకటేశ్వర్లు, గుర్రాయిగూడెంలో రమేష్, ముంగయ్యబంజరులో గోపాలకృష్ణ, ప్రోకిలగూడెంలో బాబు, రావికంపాడులో సరిత, తిప్పనపల్లిలో రామారావు, వెంకటాయతండాలో పద్మ (అందరూ కాంగ్రెస్) విజేతలుగా నిలిచారు. టీఆర్ఎస్ తరపున మద్దుకూరులో కృష్ణవేణి, రేపకవాడలో ప్రభావతి, తుంగారంలో ప్రవీణ్ ప్రకాష్ గెలుపొందగా, సీపీఎం మద్దతుతో సీతాయిగూడెంలో రామలక్ష్మి గెలుపొందారు.

**4. దమ్మపేట మండలం:** దమ్మపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ అనుకూల అభ్యర్థులు అధిక స్థానాలను కైవసం చేసుకున్నారు. అచ్చులపురంలో రమేష్, ఉట్లపల్లిలో గురుమూర్తి, కొత్తపాలెంలో బాలలక్ష్మి, బాలరాజుగూడెంలో లక్ష్మి, దిబ్బమెట్లలో ఈదయ్య, గండుగులపల్లిలో ఉషారాణి, ఇల్లూరిపాడులో రాజాకమారి, ములుకినగూడెంలో రుక్మిణి, మునిపల్లిలో రాజశేఖర్, మండలపల్లిలో శ్రీనివాసరావు, వాగుపల్లిలో శ్రీనివాసరావు, కడమగూడెంలో జయమ్మ (అందరూ కాంగ్రెస్) విజయం సాధించారు. టీఆర్ఎస్ తరపున గుర్రాయిగూడెంలో మోహన్, పల్లపుగండిలో సునీల, పిద్దంరాజుగూడెంలో రుద్రమణి, రామారావుపేటలో రంగలక్ష్మి, సీతారాంపురంలో రంగయ్య గెలుపొందారు.

**5. చుంచుపల్లి మండలం:** ఈ మండలంలో సీపీఐ ,కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ జరిగింది. కాంగ్రెస్ తరపున 3 ఇంక్లైన్లో ప్రవళిక, చుంచుపల్లిలో వీరన్న, రాంపురంలో అనిత, వెంకటేశఖనిలో రవిందర్ గెలిచారు. సీపీఐ మద్దతుతో 7 పంచాయతీల్లో విజయం సాధించారు. ఇంక్లైన్లో సింధు, బాబు క్యాంపులో కుమారి, గౌతమేశ్వరలో కల్యాణి, మునగదొనలో సీతారాములు, మినుబల్లిలో సుజాత, ప్రకాశనగర్లో రాములు, రామాంజనేయకాలనీలో నాగూర్ విజయం సాధించారు. టీఆర్ఎస్ తరపున డోన్ బాద్లో జ్యోతి, ఏపీఎస్ నగర్లో శ్రీకాంత్, వెంకటేశ్వరకాలనీలో సరిత విజేతలుగా నిలిచారు.

**6. ముల్కలపల్లి మండలం:** ముల్కలపల్లి మండలంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలతో పాటు ఇతరులు మద్దతు తెలిపిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ తరపున జగన్నాథపురంలో వినోద్, ములకులపల్లిలో చంద్రశేఖర్, పాతగూడెంపాడులో రవి, సీతాయిగూడెంలో చంద్రకళ గెలుపొందారు. టీఆర్ఎస్ మద్దతుతో చాటకొండలో పద్మ, పోకలగూడెంలో ధార్యా, రామచంద్రాపురంలో తిరుమలమ్మ, తిమ్మంపేటలో శ్రీనివాసరావు విజయం సాధించారు. సీపీఎం తరపున మాదారంలో సుజాత గెలిచారు.

**7. పాల్వంచ మండలం:** పాల్వంచ మండలంలో కమ్యూనిస్టులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకోగా, కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చింది. కమ్యూనిస్టులు తరపున బోదరగొందిలో లక్ష్మి, రామచంద్ర బంజరలో సురేష్, తండాలో నాగేశ్వరరావు, ప్రేమ్ నగర్లో వినోద్, రామకృష్ణ పురంలో భాగ్యలక్ష్మి, లక్ష్మీదేవిపల్లిలో లక్ష్మి గెలిచారు. కాంగ్రెస్ తరపున నారాయిగూడెం తండాలో రామ్మా, పైడిపాలెం యానంబాయిలులో మహేష్, లక్ష్మీదేవిపల్లి లో నరేష్ విజయం సాధించారు. టీఆర్ఎస్ మద్దతుతో సత్యానారాయణపురంలో సంధ్య గెలిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి స్థానికంగా లభించిన అపారమైన ప్రజాదరణను స్పష్టం చేశాయి. ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ సాధించిన విజయాలు టీఆర్ఎస్ అధిష్టానానికి పునరాలోచన కలిగించే అంశాలుగా మారాయి. భద్రాద్రి జిల్లాలో దమ్మపేట, అశ్వారావుపేట, చంద్రుగొండ వంటి మండలాల్లో కాంగ్రెస్ గెలుపు ఆ పార్టీ బలాన్ని పెంచగా, పాల్వంచ, చుంచుపల్లి వంటి పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో కమ్యూనిస్టులు తన సాంప్రదాయక బలాన్ని నిరూపించుకుంది. టీఆర్ఎస్ పార్టీ కూడా అన్ని మండలాల్లోనూ గణనీయమైన స్థానాల్లో విజయం సాధించినప్పటికీ, కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో వెనుకబడింది. ఈ ఎన్నికల తీర్పు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీల వ్యూహాలకు, పొత్తులకు, అభ్యర్థుల ఎంపికకు ప్రధాన మార్గదర్శిగా నిలవనుంది.